**తేదీ: ఏప్రిల్** 29, 2014

# <u>ప్రచార డయరీ – ఏప్రిల్ 29, 2014</u>

**అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

ఏప్రిల్ 30 నాడు జరుగవలసిన ఎన్నికల స్థానాల్లో ప్రచారం నిన్న ముగిసింది. నేను నా అమ్రిత్సర్ ప్రచారాన్ని ముగించాను. నా అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన నాటి నుండి ఇప్పటివరకు ఇది ఏడు వారాల ప్రచారం. సుదీర్ఘ ప్రచారాన్ని కొనసాగించడం కష్టం. నిబద్ధత కలిగిన మద్దతుదారులు, అనుభవం కలిగిన ఎన్నికల యంత్రాంగమే కాకుండా, అభ్యర్థి తెలివిగా ఉండి ప్రచారములో ఓటరుల ఆసక్తిని కొనసాగించాలి. ఒకే అంశాన్ని ఏడు వారాల పొడుగునా కొనసాగిస్తే ఓటర్ల ఆసక్తి తరిగి, వారికి ఉన్న నిశిత దృక్పదాన్ని కోల్పోతారు.

ప్రచారములో ఆధునిక సాంకేతిక సాధనాలు చాలా ఉపయోగపడుతాయి. నా రోజువారీ బ్లాగు నా ప్రచారములో భాగము. అది అమ్రిత్సర్ లోనే నన్ను రెండులక్షల మందితో కలిపింది. వీరిలో ఎక్కువమంది ఇదివరకు నన్ను ఫస్ బుక్ లో అనుసరించిన వారే లేక రిపోస్ట్ పొందినవారు. ప్రతి రోజు నేను పది నుండి పదిహేను కార్యక్రమాల్లో ప్రసంగించేవాడను. ప్రముఖ పౌరుల గృహాలను సందర్శించడం, అక్కడ వారు కొన్ని వందల మందిని కూడగట్టి వారిని నాకు పరిచయం చేయడం జరిగేది. పల్లెల్లో అకాలీ దల్ సంస్థాగత బలం చాలా పథిష్టముగాను, నిబద్ధతతోను ఉంటుంది.

నాకు పోటీగా ఉన్న కాంగ్రెస్ ప్రచారాన్ని ఎదుర్కొన్నాను, దానికి క్రొత్త ఆలోచనలు ఉడిగిపోయాయి. కేప్టన్ గారు ఆయన వృత్తిలో ఇప్పటివరకు అకాలీ దల్ తో ఎలా ప్రవర్తించారో అదేవిధముగా నాతో కూడా ప్రవర్తించారు – దురుసుగాను, అమర్యాదగాను, ఆరోపణలను సృష్టించడం లాంటివి. ఆయన దురదృష్ట వశాత్తూ విభిన్నమైన ప్రచారాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. నా ప్రచారం జాతీయ స్థాయిలోగానీ, అమ్రిత్సర్ ప్రాంతములోగానీ అంశాలు, సమస్యల ప్రాతిపదికన జరిగినది. ఆయన ఆరోపణలను మర్యాదగాను, అయితే

ఖచ్చితముగాను త్రిప్పికోట్టాను. కేప్టన్ గారు అవలంభించిన అభివృద్ధి నిరోధక ప్రచార వ్యూహం నాపై సఫలత సాధించజాలదు.

## ఒక ప్రచారాన్ని ఎలా తయారు చేయాలి?

చివరి రెండు విడతలకు ప్రచారం మిగిలి ఉండగా కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రచార నిర్వహణ ప్రచారము ఎలా నిర్వహించరాదు అన్నదానిపై ఒక టెక్స్ట్ బుక్ పాటములా ఉన్నది. కేంద్రము రాష్ట్రాలకు కేటాయింపులు చేయడం, ఆర్.టి.ఐ. చట్టం, ఆహార బిల్లు, భూమి బిల్లు ప్రచారానికి ముఖ్య అంశాలుగా కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రసంగ గ్రంథకర్తలు భావించారు. వారు ప్రజల మనోభావాలను పూర్తిగా విస్మరించారు. డిసెంబరులో నాలుగు రాష్ట్ర ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ అధికారం కోల్పోతుందని దేశం మొత్తం నిర్ణయానికి వచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక భావన కాంగ్రెస్ కు వ్యతిరేకముగా పనిచేస్తుందని అప్పటికే తెలిసింది.

ఒక వైపు నరేంద్ర మోడీ గారు ప్రజామనోభావాలకు అనుగుణముగా వ్యవహరిస్తూ ఉంటే, అతనిపైకి చిదంబరం, సిబాల్, తివారి, జైరాం, ఆనంద్ శర్మ, బేని ప్రసాద్ ల దురుసైన విమర్శలు గుప్పించడం, అమర్యాదగా ప్రవర్తించడం ద్వారా దానిని విస్చిన్నం చేయవచ్చని భావించారు. ఆ విధముగా వారు వారినే విస్చిన్నం చేసుకొన్నారు. వారిలో ఎక్కువ మంది పోటీ చేయలేదు లేక వారి నియోజకవర్గాల్లోనే మూడవ స్థానానికి నేట్టివేయబడుతారు.

జైరాం, సిబాల్ లు కాంగ్రెస్ కి దేముడు ఇచ్చిన వరం. వారు ఒక క్రొత్త తరహా ప్రచారాన్ని తయారు చేయడానికి పూనుకొన్నారు. అది ఒక తప్పుడు ప్రచారం అయినప్పటికీ వారి 'టాఫీ ప్రచారం' బహుబాగా జరుగుతున్నదని చిన్నపిల్లల్లా సంబరపడ్డారు. రాహుల్ గాంధి కేజ్రివాల్ తరహాలో ప్రవర్తించడానికి పూనుకొన్నారు. గత పదేన్నుగా సి.బి.ఐ. ని దుర్వినియోగము చేసిన సిబాల్, ఇష్రాత్ జహాన్ కేసులో అది మోడీపై సాక్ష్యాలను పట్టుకోలేక పోయిందని దానిని దూషించడం మొదలు పెట్టారు. మీడియాలో వెలుగులోకి వచ్చిన క్రొత్త వ్యక్తి, సుర్జేవాలా, ఒక గుర్తు తెలియని గుంపు మోడీతో ఫోటో కోసం నిలుచుండడాన్ని చూసి, వారిలో ఒక దొంగను గుర్తించారు. అతడి సంతోషాన్ని చూస్తుంటే ఈ అంశం ఆధారముగా కాంగ్రెస్ అప్పుడే

ఎన్నికలను గెలిచినట్టు భావించారు. అది సత్ఫలితాలను ఇవ్వకపోవడముతో, మరలా 'స్నూప్ గేటు' వివాదానికి పునర్జన్మను ఇచ్చారు, ఇప్పుడైనా అది ఫలితాలనిస్తుందనే ఆశతో. కానీ ఒకసారి పరిస్థితులు క్షీణించడం మొదలయితే అవి తీవ్రముగా క్షీణిస్తాయి. అలా అది కూడా ఫలించలేదు. సరయిన అంశాలు లేకుండా, కల్పించిన అంశాలపై ప్రచారము ఆధారముగా ఎన్నికలలో పోటీ పడితే ఇటువంటి ఒడుదుడుకులనే ఎదుర్కోవలసి వస్తుంది. అలా కాంగ్రెస్ దాని ప్రచారాన్ని కొనుగోలు చేయడములోనే నిలబడి పోయింది.

*****